క్లుప్తంగా

అదనపు కట్నం వేధింపులపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న భర్తపై మహిళ కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం కేసు నమోదు చేశారు. వించిపేట ఇస్మాయిల్ వీధికి చెందిన గూడపాటి సుప్రియకు గుడివాడకు చెందిన రామారావుతో 2014లో వివాహమైంది. రామారావు రైల్వేలో ఉద్యోగం చేస్తుంటాడు. వివాహ సమయంలో భారీగా కట్నం, ఇతర లాంఛనాలు ఇచ్చారు. వివాహం అనంతరం పంజాసెంటర్‌లోని రైల్వే క్వార్టర్స్‌లో కాపురం పెట్టారు. సుప్రియ 186 సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా ఉద్యోగం చేస్తోంది. కొంత కాలంగా రామారావు భార్యను సరిగా పట్టించుకోకపోవడమే కాకుండా ఇతరులతో వివాహేతర సంబంధాలు అంటకడుతూ వేధింపులకు గురి చేయసాగాడు. ఇటీవల పుట్టింటికి వెళ్లి అదనపు కట్నం తీసుకురావాలని వేధించడంతో బాధితురాలు పుట్టింటికి చేరింది. భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

నేడు పాతశివాలయంలో విషు వేడుకలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):నగరంలోని భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం (పాతశివాలయం) ప్రాంగణంలో కొలువై ఉన్న అయ్యప్పస్వామి వారి ఆలయంలో ఈ నెల 15వ తేదీన విషు (కేరళ ఉగాది) వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.హేమలతాదేవి తెలిపారు. స్వామి వారి దర్శనం అనంతరం గణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమాలను ఆలయ అర్చకస్వామి కె.మురళీధరన్‌నంబూద్రి ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ వైదిక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వసంత



భవానీపురం(విజయవాడపశ్చిమ):పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలంలోని వైఎస్సార్‌కాలనీలోగల పెద్ద మసీదులో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలు శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. తొలుత ఆయన మసీదులో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఇఫ్తార్ విందును ప్రారంభించారు. అల్లాహ దయతో అందరూ సుభిక్షంగా ఉండాలనా ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బయ్యారపు రవికిషోర్, గొల్లపూడి 10వ సెగ్మెంట్ ఎంపీటీసీ షేక్ సైదాబీ, షేక్ హిమవలి, కో ఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో జగనన్నే మా భవిష్యత్



భవానీపురం(విజయవాడపశ్చిమ):చిట్టినగర్ 47వ డివిజన్ 148వ వార్డ్ సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ గోదావరి గంగ పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లిన సందర్భంలో 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు నినాదాలు చేశారు. గత ప్రభుత్వ పాలనకు, సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనకు గల వ్యత్యాసాన్ని వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గోదావరి బాబు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామళ్ల జోజి, తాండ్ర ఇంద్రకుమార్, కామళ్ల కిషోర్, గృహసారథులు దుర్గ, మల్లేశ్వరి, పెండెం ఏసుబాబు, వాలంటీర్ ప్రియాంక పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.54 వేలు విరాళం



పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం గుంటూరుకు చెందిన రెడ్డిబత్తిన ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.54 వేలు ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు చేతుల మీదుగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన మండవ చంద్రకాంత్, తిరుపతమ్మ దంపతులు రూ.10,116 అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. ఆలయ పాలకవర్గ సభ్యులు కోలా రామారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన

పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఇతర నాయకులు



విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రత్నకుమారి, దుర్గారావు



47వ డివిజన్ టేసర్‌పేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి



అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు,



అకాడమీ హైస్కూల్లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ విఠల్‌రావు తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. భవానీపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాలిమెట్ల శరత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి అంబేడ్కర్ పునాది వేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం పౌరులకు హక్కులు కల్పించిందన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎస్సీ కమిషన్ సభ్యులు కాలే పుల్లారావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, నాయకులు ఆకుల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పడిగపాటి చైతన్య రెడ్డి, మైలవరపు రత్నకుమారి, గోదావరి గంగ, హర్షద్, ఇర్ఫాన్, కోటిరెడ్డి, యాలకల చలపతిరావు,ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు నాయకులు దాసి జయప్రకాశ్ కెనడి, లాజర్, మదిర ప్రభాకర్, కనకారావు,కామళ్ళ జోజి, తోకల శ్యామ్, జోసఫ్, తాండ్ర ఇంద్ర, విజయలక్ష్మి,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు,వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

వించిపేట(విజయవాడపశ్చిమ):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి చిట్టినగర్ టైలర్‌పేటలో శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చేపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 49వ డివిజన్, రామాలయంవీధిలో నిర్వహించిన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసి జయప్రకాష్ కెనడి, ప్రముఖ న్యాయవాది కోపెల మోహన్ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. రూపబాయమ్మ ట్రస్ట్ చైర్‌పర్సన్ యర్ర జోస్న విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు గాడుపేరు సుధీర్, పాలిమెట్ల శరత్, కృపా, జోజి, చేపూరి వినోద్, సంపత్, బడుగు అప్పారావు, గొబ్బి చంద్రరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వెలాంగణిమాత సవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లకమాల రామారావు ఆధ్వర్యంలో చిట్టినగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు మజ్జిగ పంపిణీ చేశారు. దళిత నాయకుడు దాసరి ఏసు, కాలి సురేష్, కెవిడి నవీన్, భాస్కర్, కుంభ గంగాధర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ప్రజా రవాణా సంస్థ నివాళి

బస్టాండ్(విజయవాడ పశ్చిమ):భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు ప్రజా రవాణా సంస్థ అధికారులు, సిబ్బంది నివాళిలర్పించారు. బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి శుక్రవారం పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ తాతినేని పద్మవతి, జిల్లా ప్రజా రవాణా సంస్థ అధికారి ఎం. ఏసుదానం ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించటమే కాకుండా దేశ తొలి న్యాయశాఖామంత్రిగా డాక్టర్ అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, కుల వివక్షత నిర్మూలనకు ఆయన చేసిన సేవ ఎనలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంబేడ్కర్ జీవిత చరిత్రపై వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. విజిలెన్స్, సెక్యూరిటీ అధికారి దాసన్న, డెప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బషీర్ అహ్మద్, వివిధ యూనియన్ అసోసియేషన్ నాయకులు, పలు డిపోల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ వికాసం సాధ్యం

విద్యతోనే సమాజం వికాసం సాధ్యమవుతుందని ఏపీ నగరాల సంఘం అధ్యక్షుడు బాయన బాబూజీ (బాబ్జీ) అన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న బాబూజీ మాట్లాడారు. అంబేడ్కర్ భావజాలాన్ని బలంగా విశ్వసిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందజేస్తున్నారన్నారు. విద్యా వికాసానికి 'అమ్మ ఒడి' విద్యాదీవెన, నాడు–నేడు వంటి పథకాలు అమలచేస్తున్న విధానాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు.

అంబేడ్కర్‌కు వైఎస్సార్ సీపీ నేతల నివాళి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):పాలప్రాజెక్టు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పలువురు వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నగర నాయకులు రాయన నరేంద్ర, 46వ డివిజన్ అధ్యక్షుడు వెన్నం రజనీకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. యువజన విభాగం నాయకులు ఆదిల్, గంటిగంపు వెంకట్, శ్యామ్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈతరం నేతలకు స్ఫూర్తి...

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ అన్నారు. బీఆర్ అంబేడ్కర్ జయంతి వించిపేటలోని ఆసిఫ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఆసిఫ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాధారణమైన ప్రజ్ఞను కనబరచిన నేత అంబేడ్కర్ అని కొనియాడారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అంబేడ్కర్ అనేక అంశాల్లో తన అపారమైన ప్రతిభను ప్రదర్శించి ఆయా వర్గాలకు దిశానిర్దేశం చేశారన్నారు. కేవలం దళిత నేతగా అంబేడ్కర్‌ను చూడరాదని, అతికొద్ది ప్రపంచ మేధావుల్లో అంబేడ్కర్ ఒకరని కొనియాడారు. భారతదేశానికి చక్కని రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా వివిధ రంగాల్లో ఆయన అందించిన సేవలను ఈ తరం నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నాయకులు జావీద్, షఫీ, మున్వర్, అజ్మత్, జిలానీ, యేసబ్, షాహుల్, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు. కాళేశ్వరరావు మార్కెట్‌లోని ఫ్రూట్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత నరహరశెట్టి నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):భారతజాతి దిశా, దశా మార్చిన మహోన్నతుడు భారతరత్న బీఆర్ అంబేడ్కర్ అని కొత్తపేట హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సోము భరత్‌కుమార్, జె.ఆనందకుమార్, డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, కుంచెం శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి యువత డాక్టర్ అంబేడ్కర్‌ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరిగే అసమానతలను రూపుమాపాలని కోరారు. ఉపాధ్యాయులు ఎం.సువర్ణకుమార్, పురుషోత్తం, ఎస్.ఇందిర, జయశ్రీ, శశికళ, రంగమని తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచమేధావి బీఆర్ అంబేడ్కర్

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని 56వ డివిజన్ కార్పొరేటర్ యలకల చలపతిరావు తెలిపారు. జై భీమ్ మాల మహానాడు సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి శుక్రవారం పాత ఆర్ఆర్ పేటలో నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భీమ్ మాల మహానాడు సొసైటీ వ్యవస్థాపకుడు జె. సాంబయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించటమే కాకుండా దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా అయన చేసిన సేవలు మరువలేనివన్నారు. సొసైటీ కార్యదర్శి భాస్కరావు, కోశాధికారి జాన్సన్, సభ్యులు జంగం కొటి, కొండయ్య, దుర్గాప్రసాద్, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ):భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చెప్పిన సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించే ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లోగల అంబేడ్కర్ విగ్రహానికి ఆమె వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావుతో కలిసి శుక్రవారం పూల మాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు వీరంకి సత్యనారాయణ, గంజి యేసురాజు, కుంభా జోజి, ఏజీఎల్ నారాయణ, రామలక్ష్మి, కారంపూడి రఘు, వల్లెపు రాము పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్య అకాడమి హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎస్ఎస్ విఠల్‌రావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం హిందూ కోడ్ బిల్లును ఆనాడే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అనంతరం ఆటల పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఎం.దేవదానం, కె. భాస్కరరావు, జి.రత్నరాజు, కేజేఎస్ ప్రకాశరావు, అంబేడ్కర్ యువజన సంఘ అధ్యక్షుడు ఆర్.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆర్.గోపాలం, సెక్రటరీ ఎం.నరసింహారావు, కోశాధికారి డి.నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఎం.సంగీతరావు పాల్గొన్నారు. చిట్టినగర్ 47వ డివిజన్ పరిధిలోని చైతన్య మాల సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతిలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ గోదావరి గంగ, 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తలూరి ఆదిలక్ష్మి, గోదావరి బాబు, అయితా కృష్ణకిషోర్, పిల్లా సూరిబాబు, కూరాకుల నాగ పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు పోతుల వెంకట్రావు, ఉపాధ్యక్షుడు గాలి దుర్గాప్రసాద్, కోశాధికారి గాలి రాజు సెక్రటరీ గాలి గురవయ్య, సభ్యులు నిర్వహించారు. 47వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. డివిజన్ ప్రెసిడెంట్, సింహాచలం దేవస్థానం పాలక మండలి సభ్యులు కూరాకుల నాగ, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి బోయళ్ల రాజేష్, క్రాంతి, డి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



అంబేడ్కర్ జయంతి సభలో మాట్లాడుతున్న ఏసుదానం



చిట్టినగర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సత్యనారాయణ, రామారావు తదితరులు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఆసిఫ్ ఇతర నేతలు

జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ



కరపత్రాలు విడుదల చేస్తున్న అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాసరావు, సిబ్బంది

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):చిన్న పాటి జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని కొత్తపేట అగ్నిమాపక శాఖ అధికారి టి.శ్రీనివాసరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కేఎల్‌రావునగర్‌లోని కొత్తపేట అగ్నిమాపక కేంద్రంలో అమర వీరులకు నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. కేటీ రోడ్డులోని చిరు వ్యాపారులు, అపార్టుమెంట్లు, వాణిజ్య సముదాయాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఆస్తుల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడి వీర మరణం పొందిన అగ్నిమాపక వీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వారం రోజుల పాటు అపార్టుమెంట్లు, కళాశాలలు, వాణిజ్య సముదాయాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):పాతబస్తీలోని పురాతన ఆలయాల్లో ఒకటైన వన్‌టౌన్ బ్రాహ్మణ వీధి వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కల్యాణోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. దేవదాయ శాఖ పరిధిలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారికి పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలోని వేదికపై స్వామి వారి కల్యాణోత్సవం చేశారు. విష్వక్సేనపూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. పుణ్యాహవచనం, యజ్ఞోపవీతధారణ, మధుపర్కాల సమర్పణ, జీలకర్రబెల్లం దారణ మంగళ్యధారణ, తలంబ్రాల సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉభయదాతలు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. తిరుమంజనోత్సవ కార్యక్రమాన్ని ఉదయం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు పాణింగిపల్లి శ్రీరామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి గెల్లి హరిగోపీనాథ్ బాబు పర్యవేక్షించారు.

పెదపులిపాకలో నేత్ర దానం

పెనమలూరు: మండలంలోని పెదపులిపాక గ్రామానికి చెందిన ముసునూరు సుబ్బారావు (85)శుక్రవారం మృతి చెందారు. ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సుబ్బారావు గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు సుబ్బారావు నేత్రాలను దానం చేయడానికి ముందుకొచ్చారు. సుబ్బారావు నేత్రాల (కార్నియాలు)ను ఎల్‌వీప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు సేకరించారు.

కారు యజమానిపై దాడి

పెనమలూరు: కారు యజమానిపై దాడి చేసిన పలువురిపై పెనమలూరు పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ ఎం.కిషోర్‌బాబు కథనం మేరకు.. విజయవాడ కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన చింతమనేని శరత్‌కుమార్ కానూరు ఆటోనగర్‌కు వ్యక్తిగత పనిపై కారులో వచ్చాడు. కారును రోడ్డుపక్కన పార్కు చేసి టింబర్ డిపోలోకి వెళ్లాడు. అతను తిరిగి వచ్చి చూసేసరికి అతని కారును లారీ ఢీకొట్టింది. ఈ విషయమై కానూరు మురళీనగర్‌కు చెందిన లారీ యజమాని ఎస్.కిషోర్‌ను కారు యజమాని శరత్‌కుమార్ నిలదీశాడు. లారీ యజమాని కిషోర్, అతని వద్ద పని చేసే వేమూరి సురేంద్రకుమార్, ఎండీ సద్దాంహుస్సేన్, సురేష్, పండు కలిసి సురేంద్రకుమార్‌పై దాడి చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రార్థనలతో సర్వ మానవాళికి రక్షణ

డెప్యూటీ సీఎం అంజాద్ బాష



ఇఫ్తార్ విందులో పాల్గొన్న డెప్యూటీ సీఎం అంజాద్‌బాష, దేవినేని అవినాష్ తదితరులు

గుణదల (విజయవాడ తూర్పు): రంజాన్ మాసంలో ముస్లింలు క్రమశిక్షణతో చేసే ప్రార్థనలు సర్వ మానవాళికి రక్షణ కల్పిస్తాయని డెప్యూటీ సీఎం అంజాద్ బాష అన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగానికి ప్రతీక అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు పవిత్రంగా నిర్వహించే ప్రార్థనలు ప్రజలదరికీ క్షేమాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. అల్లా ప్రవక్త ఖురాన్ గ్రంథం ద్వారా మనకు నేర్పించిన నీతి మార్గంలో నడచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో స్నేహ పూర్వకంగా మెలగాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్చార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మైనారిటీలకు ప్రభుత్వం అండగా ఉటుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వివరించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆసిఫ్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ సుభాని తదితరులున్నారు.

వెల్‌నెస్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి



పెనమలూరు: గ్రామాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.గీతా బాయి సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తికావడంతో పెనమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ గీతాబాయి మాట్లాడుతూ.. వెల్‌నెస్ సెంటర్లు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నాలు, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఈ సెంటర్లలో ఉచిత వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ హెల్త్ సెంటర్లకు 104 వైద్య సేవలు అనుసంధానంగా ఉంటాయన్నారు. ప్రోగ్రామ్ అధికారులు సుదర్శన్‌బాబు, విజయభారతి, వైద్యులు బిజిలీ శ్రీనివాస్, రవికుమార్, రాజా, సీహెచ్ఓ కుమార్, డీఎంఓ రామారావు పాల్గొన్నారు.